ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 14-10.2025 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మంగోలియా అధ్యక్షుడు ఖురేల్సుఖ్ ఉఖ్నా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మో దితో చర్చలు జరుపుతారు.

2. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ బ్రెజిలియాలో జరిగిన ప్రీ- **COP30** మంత్రివర్గ రౌండ్ టేబుల్‌లో పాల్గొన్నారు.

3. ఇజ్రాయెల్, పాలస్తీనా బందీల విడుదల కు, శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి ఈజిప్ట్, ఖతార్ పోషించిన కీలక పాత్ర ను మన దేశం ప్రశంసించింది. అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదించిన ఇజ్రాయెల్ పాలస్తీనా శాంతి ఒప్పందాన్ని ఆమోదించింది.

4. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ లో భారత్ 63 పరుగులతో ఈరోజు ఆటను తిరిగి ప్రారంభిస్తుంది.

**PREZ MONGOLIA - INDIA**

మంగోలియా అధ్యక్షుడు ఖురేల్సుఖ్ ఉఖ్నా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మో దితో చర్చలు జరుపుతారు. ఇరుపక్షాలు యావత్ ద్వైపాక్షిక సంబంధాల ను సమీక్షిస్తాయి. చర్చల తర్వాత అనేక అవగాహన ఒప్పందాలపై సంతకం చేసే అవకాశం ఉంది. మంగోలియా అధ్యక్షుడు ఈ సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలు సుకుంటారు. మంగోలియా అధ్యక్షుడు గౌరవార్థం రాష్ట్రపతి ముర్ము విందును ఏర్పాటు చేస్తారు . అధ్యక్షుడు ఖురేల్సుఖ్

ఉఖ్నా నాలుగు రోజుల భారత్ పర్యటన నిమిత్తం నిన్న న్యూఢిల్లీ చేరుకున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. మంగోలియా అధ్యక్షుడితో పాటు క్యాబినెట్ మంత్రులు , పార్లమెంటు సభ్యులు, సీనియర్ అధికారులు , వ్యాపార, వాణిజ్య దిగ్గజాలు, సాంస్కృతిక ప్రతినిధులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఆయన వెంట ఉంది. అధ్యక్షుడిగా ఖురేల్సుఖ్ మన దేశానికి రావడం ఇదే మొదటిసారి.

**NSD**

**PM-CANADA FM**

కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ నిన్న న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశం అయ్యారు. అనితా ఆనంద్ భారత పర్యటన , భారత్-కెనడా ద్వైపాక్షిక భాగస్వామ్యానికి కొత్త ప్రేరణనిస్తుందని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఏడాది జూన్‌లో జరిగిన జీ7 శిఖరాగ్ర సమవేశంలో తాను కెనడాను సందర్శించి మార్క్ కార్నీ తో జరిపిన సమావేశాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. వాణిజ్యం, ఇంధనం, సాంకేతిక పరిజ్ఞానం , వ్యవసాయం, ప్రజల మధ్య సంబంధాలలో రెండు దేశాల మధ్య మెరుగైన సహకారానికి ప్రాముఖ్యత ఉందని నరేంద్రమోది తెలియచేశారు.

**NSD**

**GOYAL-CANADA FM**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ నిన్న న్యూఢిల్లీలో కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్‌ను కలు సుకున్నారు. విద్యుత్, సాంకేతిక పరిజ్ఞానం, ఆహార భద్రత రంగంలో సహకార రంగాలను అన్వేషించడంపై చర్చలు జరిపామని సామాజిక మాధ్యమ పోస్ట్ లో గోయల్ పేర్కొన్నారు. పరస్పర నమ్మకం, గౌరవం ఆధారంగా పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్యం, పెట్టుబడి, ఆర్థిక సంబంధాలను పునరుద్ధరించడానికి భారత్ సంసిద్ధంగా ఉందని గోయల్ పునరుద్ఘాటించారు.

**NSD**

**AGUJARAT ASHWINI VAISHNAV**

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న గుజరాత్‌లోని ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో కీలకమైన నిర్మాణంలో భాగంగా ఉన్న బిల్మోరా బుల్లెట్ రైలు స్టేషన్‌ను సందర్శించారు. నిర్మాణం, ట్రాక్-లేయింగ్ పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... బిలిమోరా నుండి సూరత్ వరకు హై-స్పీడ్ రైలు నెట్‌వర్క్ మొదటి విభాగం 2027 నాటికి అందుబాటులోకి వస్తుందని వైష్ణవ్ పునరుద్ఘాటించారు.

**(బైట్-అశ్విని వైష్ణవ్)**

**NSD**

**YADAV-COP30**

కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ బ్రెజిలియాలో జరిగిన ప్రీ- **COP30** మంత్రివర్గ రౌండ్ టేబుల్‌లో పాల్గొన్నారు. పారిస్ ఒప్పందం పై బహుపాక్షికత , సమానత్వం, సమిష్టి సంకల్పంపై విశ్వాసాన్ని COP30 పునరుద్ఘాటించాలని ఆయన నొక్కి చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్యాచరణ-ఆధారిత, సహకార బహుపాక్షికతను కలిగి ఉన్న దేశీయ , అంతర్జాతీయ చ ర్యల ద్వారా పరిష్కారా లు కనుగొనడం లో భారత్ ఎలా భాగమైందో భూపేందర్ యాదవ్ వివరించారు.

**NSD**

**INDIA-TRUMP PEACE DEAL**

గాజాలో రెండేళ్ల యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో గత రాత్రి జరిగిన షర్మ్ ఎల్-షేక్ శాంతి సదస్సులో కేంద్ర విదేశాంగ , పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ప్రపంచ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా అల్-సిసి కలిసి నిర్వహించారు . ఈ సదస్సు అనేక మంది ప్రపంచ నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చింది. భారత్ మధ్యప్రాచ్యంలో శాంతిని కోరుకుంటుందని, పరస్పర సంభాషణ, దౌత్యం ద్వారా సమస్యల పరిష్కారానికి మద్దతు ఇస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇజ్రాయెల్, పాలస్తీనా బందీల

విడుదలను సులభతరం చేయడంలో , శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో ఈజిప్ట్ , ఖతార్ పోషించిన కీలక పాత్ర ను మన దేశం ప్రశంసించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గాజా శాంతి ప్రణాళికను న్యూఢిల్లీ నిరభ్యంతరంగా ఆమోదించింది.

**NSD**

**WB-DURGAPUR**

పశ్చిమ బెంగాల్‌లో , ఒక ప్రైవేట్ కళాశాలకు చెందిన వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో మరో ఇద్దరు నిందితులను దుర్గాపూర్ కోర్టు పోలీసు కస్టడీకి అప్పగించింది. కాగా, ఇంతకుముందు మరో ముగ్గురు నిందితులను పది రోజుల పాటు పోలీసు కస్టడీకి పంపిన సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సి.వి. ఆనంద బోస్ నిన్న దుర్గాపూర్‌లోని ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించారు. ఈ కేసులో అధికార తృణమూల్ కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉందని రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి ఆరోపించారు. బిజెపి నాయకురాలు , లోక్‌సభ ఎంపీ బన్సూరి స్వరాజ్ కూడా ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఒడిశా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సోవన మొహంతి నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల బృందం బాధితురాలిని పరామర్శించి, ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు.

**NSD**

**TRUMP-MODI-FRIEND**

నిన్న ఈజిప్టులో జరిగిన షర్మ్ ఎల్-షేక్ స దస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతను ప్రశంసించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మో దిని 'చాలా మంచి స్నేహితుడు ' అని సంబోధించారు. అధ్యక్షుడు ట్రంప్ మన దేశాన్ని గొప్ప దేశంగా అభివర్ణించారు.

S/B-TRUMP

పాకిస్తాన్, భారత్ మధ్య సంబంధాలు సాధారణ స్థితికి వస్తాయని అధ్యక్షుడు ట్రంప్ కూడా ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు దేశాలు చాలా చక్కగా కలిసి జీవించబోతున్నాయని తాను భావిస్తున్నానని ట్రంప్ అన్నారు. గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని ముగించడానికి

చారిత్రాత్మక శాంతి ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత ఆయన వ్యాఖ్యలు చేశారు. చారిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడంపై అభినందనలు తెలిపేందుకు ప్రధాన మంత్రి మోది అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్ చేసిన సంగతి తెలిసిందే.

**NSD**

**GOVT-TAX COLLECTION**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 6.33 శాతం పెరిగి 11.89 లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. ఏప్రిల్ 1 నుండి అక్టోబర్ 12 వరకు నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు దాదాపు 5.02 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయని ఆదాయపు పన్ను శాఖ తెలిపింది, గత ఏడాది ఇదే కాలంలో ఇది 4.92 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది.

**NSD**

**NOBEL PRIZE IN ECONOMIC**

అర్థశాస్త్రంలో చేసిన ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిపై చేసిన విశిష్ట కృషికి గాను జోయెల్ మోకిర్, ఫిలిప్ అగియోన్, పీటర్ హొవిట్ లకు 2025 సంవత్సరానికి గాను నోబెల్ బహుమతి లభించింది. ఆవిష్కరణ-ఆధారిత ఆర్థిక వృద్ధిని వివరించినందుకు ఈ ముగ్గురు ఆర్థికవేత్తలను ఈ బహుమతికి ఎంపిక చేసినట్లు నోబెల్ కమిటీ తెలిపింది. ఆర్థికవేత్తలు, విధాన రూపకర్తలు, ఆర్థిక పురోగతి మూలాలను బాగా అర్థం చేసుకోవడానికి వారి పరిశోధన సహాయపడిందని నోబెల్ కమిటీ పేర్కొంది.

**NSD**

**TEST CRICKET - IND VS WI**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ లో భారత్ 63 పరుగుల తో ఈరోజు ఆటను తిరిగి ప్రారంభిస్తుంది. మ్యాచ్ ఉదయం 09:30 గంటలకు ప్రారంభమవుతుంది. K.L. రాహుల్, సాయి సుదర్శన్ క్రీజులో ఉన్నారు . ఈ మ్యాచ్ గెలవడానికి భారతజట్టు ఇంకా 58 పరుగులు చేయవలసి ఉంది.

**NSD**

**IMD**

ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే, దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, మాహే, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, ఒడిశా, దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, తెలంగాణ ప్రాంతాలలో కూడా ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాగా, ఈ ప్రాంతాలలో ఈ నెల 17 వరకు ఇదే వాతావరణ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని కూడా ఆ శాఖ తెలియజేసింది.

**NSD**

**BIHAR ELECTIONS**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. జాతీయ , రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారులు EVM నిర్వహణ వ్యవస్థ ద్వారా రాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలియజేసింది. అన్ని జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గాల వారీగా రాండమైజేషన్ EVMలు, VVPATల జాబితాలను పంచుకున్నట్లు భారత ఎన్నికల సంఘం తెలిపింది. ఈ EVMలు, VVPATలను ఈ ప్రతినిధుల సమక్షంలో అసెంబ్లీ స్ట్రాంగ్ రూమ్‌లో నిల్వ చేస్తారని పేర్కొంది.

NSD

**SJ MP-I 14/10/2025**

**PREZ MONGOLIA - INDIA**

President of Mongolia Khurelsukh Ukhnaa will hold talks with Prime Minister Narendra Modi today and both sides will review the entire gamut of bilateral relations. Several MoUs are expected to be signed after the talks. The Mongolian President will meet President Droupadi Murmu at Rashtrapati Bhavan today evening and President Murmu will host a banquet in the honour of the visiting dignitary. President of Mongolia Khurelsukh Ukhnaa arrived in New Delhi yesterday on a four day visit to India. He was received by Union Minister of State for Civil Aviation Murlidhar Mohol at the airport. The President of Mongolia is accompanied by a high-level delegation comprising Cabinet Ministers, Members of Parliament, senior officials, business leaders, and cultural representatives.

This is President Khurelsukh’s first visit to India as President.

**<><>ANUPAM/DIPENDRA/ANAND/0450**

**SJ MP-II 14.10.2025**

**TRUMP-MODI-FRIEND**

US President Donald Trump has praised India and called Prime Minister Narendra Modi 'a very good friend' during his speech at the Sharm el-Sheikh Summit in Egypt, yesterday. President Trump called India a great country with a very good friend of him - Prime Minister Narendra Modi working at the top. Trump said Prime Minister Modi has just done a fantastic job.

**[ S/B- US PREZ TRUMP]**

President Trump also expressed optimism on relations between Pakistan and India. Mr Trump said, he thinks that both countries are going to live very nicely together. His remarks came after the signing of the historic peace agreement to end the Israel-Hamas war in Gaza. President Trump's statement comes days after Prime Minister Modi held a phone call with President Trump to congratulate him on the success of the historic Gaza peace plan. **<><>AISHWARYA/IANS/ANI/0430**

**SJ MP-I 14.10.2025**

**GOVT-TAX COLLECTION**

The net direct tax collection grew 6.33 per cent so far in current financial year to over 11.89 lakh crore rupees. Income Tax Department said, from 1st April to 12th October, net corporate tax collection stood at around 5.02 lakh crore rupees, up from 4.92 lakh crore rupees in the same period last year. Non-corporate tax stood at around 6.56 lakh crore rupees, up from over 5.94 lakh crore rupees in the same period in 2024. Securities Transaction Tax collection stood at 30 thousand 878 crore rupees, up from 30,630 crore in 2024. Gross direct tax collection, before adjusting refunds, stood at over 13.92 lakh crore rupees. It registered 2.36 per cent growth over the year-ago period. However, the refund issuances dropped 16 per cent to 2.03 lakh crore rupees.

**<><>CB/ANAND/ANUPAM/0449**

**SJ MP-I 14.10.2025**

**YADAV-COP30**

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav participated in the Pre-COP30 Ministerial Roundtable in Brasilia. He emphasised that as it marks a decade since the Paris Agreement, COP30 must reaffirm faith in multilateralism, equity, and collective resolve to deliver real, measurable action for people and the planet. Mr Yadav elaborated on how India, under the leadership of Prime Minister Narendra Modi has been a part of the solution, through domestic and international initiatives that embody action-oriented and cooperative multilateralism. He stressed that COP30 should be the COP of Adaptation, advancing finance, cooperation, and locally grounded solutions.

**<><>ANUPAM/2053/HRS**

**SJ MP-II 14.10.25**

**TEST CRICKET - IND VS WI**

In Test Cricket, India will head towards a commanding victory after resuming their 2nd innings at an overnight score of 63 for 1 at Arun Jaitley Stadium in Delhi this morning. The match will begin at 09:30 AM. K.L. Rahul and Sai Sudarshan are on the crease and the hosts are just 58 runs away from sweeping the series with 2-0. Earlier on Day 4, John Campbell and Shai Hope made tons that kept West Indies alive in the match. However, India’s bowling attack triggered a late collapse as Bumrah and Kuldeep each bagged 3 wickets, while Siraj also picked up 2. After restricting visitor's 2nd innings at 390 runs, India came to bat for an easy chase but soon lost Jaiswal's wicket. However, Rahul and Sai Sudharsan steadied the chase and ended Day 4 firmly.

**CHIRAG/AISHWARYA/NET/0518 HRS**

**SJ : SWATI MP-I 14.10.2025**

**WB-DURGAPUR**

In West Bengal, a court in Durgapur has remanded two more suspects to police custody in connection with the gang rape of a medical student from a private college. This comes a day after three other accused were sent to police custody for ten days. West Bengal Governor Dr. C.V. Ananda Bose visited the victim at a hospital in Durgapur yesterday. Calling the incident "heart-wrenching, the Governor also met with the victim’s parents and assured them that all necessary steps would be taken to

ensure justice. Leader of the Opposition in the state assembly, Suvendu Adhikari, alleged that leaders of the ruling Trinamool Congress are involved in the case. BJP leader and Lok Sabha MP Bansuri Swaraj also strongly condemned the incident.

A three-member team from the Odisha Commission for Women, led by Chairperson Sovana Mohanty, visited the victim after reportedly being delayed for a long period. The incident has drawn widespread condemnation. Several political parties, including the Left, criticized Chief Minister Mamata Banerjee for her recent remarks suggesting that women and girls should avoid going out at night. Women's organizations and civil society groups also staged protests outside the private medical college where the victim is enrolled. The student was allegedly gang raped on the night of 10th of this month, near the college campus, while returning from dinner with a friend. CB/**KALYAN LAHA/KOKLATA/MAIL/0534 HRS**

**BAIG:: SUSHMA NP-I 13.10.25**

**INDIA-TRUMP PEACE DEAL**

Union Minister of State for External Affairs and Environment, Kirti Vardhan Singh, joined global leaders at the Sharm El-Sheikh Peace Summit tonight aimed at ending two years of war in Gaza. The summit was co-hosted by US President Donald Trump and Egyptian President Abdel Fattah Al-Sisi, and brought together several world leaders.

In a statement, the Ministry of External Affairs, MEA declared that India stands for peace in the Middle East and supports the resolution of issues through dialogue and diplomacy. New Delhi explicitly endorsed President Trump’s Gaza peace plan, while expressing appreciation for the pivotal roles played by Egypt and Qatar in facilitating hostage releases and advancing the peace process. Highlighting India’s proactive stance on global peacekeeping initiatives, the MEA stated that India will support all efforts toward achieving lasting peace in the region.

<><>BAIG/IANS/MEA SITE/0128 HRS

**BS EP-I 13.10.2025**

**GOYAL-CANADA FM**

Commerce and Industry Minister Piyush Goyal today met Foreign Minister of Canada Anita Anand in New Delhi. In a social media post, Mr Goyal said, the discussions focused on exploring areas of cooperation in

the field of energy, technology, and food security. He also reiterated country's readiness to reinvigorate mutually beneficial trade, investment, and economic ties based on trust and respect.

**<><>ANUPAM/2028**

**BS:HC EP-I 13.10.2025**

**EVE GUJRAT ASHWINI VAISHNAW**

Railways Minister Ashwini Vaishnaw today visited the under-construction Bilimora Bullet Train Station, a key node of the Mumbai-Ahmedabad Bullet Train Project in Gujarat. The Minister reviewed the progress of construction and track-laying works. Briefing the media, Mr Vaishnaw reiterated that the first section of the High-Speed Rail network, from Bilimora to Surat, will be operational by 2027.

**Byte- Ashwini Vaishnaw**

The Mumbai-Ahmedabad Bullet Train Project, country's first 508 kilometers high-speed rail corridor, has achieved significant milestones, including the completion of 325 kilometers of viaduct, 400 kilometers of pier work, and the construction of multiple bridges and tunnels.

WhatsApp Video 2025-10-13 at 3.54.32 PM.mp4

**<><>Aparna Khunt, Ahmedabad, MAIL, 1725 HRS**

**BIHAR ELECTIONS**

The Election Commission has said that first randomisation of Electronic Voting Machine-Voter Verifiable Paper Audit Trail for the first phase of Bihar Assembly Elections has been completed. According to the Commision, the randomisation was done through EVM Management System by the District Election Officers in the presence of the representatives of National and State Recognised Political Parties. The Poll Body said that constituency wise lists of randomized EVMs and VVPATs were shared with the representatives of all National and State Recognised Political Parties. It said, these EVMs and VVPATs will be stored in the concerned Assembly Strong Room in the presence of the representatives of National and State Recognised Political Parties. The list will also be shared with all the contesting candidates.

**SJ MP-I 14.10.25**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Andhra Pradesh, Kerala, Mahe, South Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal today. According to the weather agency, places over Andhra Pradesh, Chhattisgarh, Kerala, Mahe, Konkan, Goa, Maharashtra, Odisha, South Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana are also expected to experience thunderstorms and lightning today. Similar weather conditions over these regions are likely to continue till the 17th of this month.

**PRIYA/0615HRS**